:: **"సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... ::  (01.02.2021)**

**01.** పల్లవి :

కట్టెదుర వైకుంఠము కాణాచయిన కొండ ।  
తెట్టెలాయ మహిమలే తిరుమల కొండ ॥ ॥ కట్టెదుర ॥

**02.** చరణం :

వేదములే శిలలై వెలసినదీ కొండ ।  
యేదెస పుణ్యరాసులే యేరులైనదీ కొండ ।  
గాదిలి బ్రహ్మాది లోకముల కొనల కొండ ।  
శ్రీదేవుడుండేటి శేషాద్రి ~~ఈ~~ కొండ ॥ ॥ కట్టెదుర ॥

**03.** చరణం :

సర్వదేవతలు మృగజాతులై చరించే కొండ ।  
నిర్వహించి జలధులే నిట్టచరులైన కొండ ।  
వుర్వి దపనులే తరువులై నిలిచిన కొండ ।  
పూర్వపుఁ టంజనాద్రి ~~ఈ~~ పొడవాటి కొండ ॥ ॥ కట్టెదుర ॥

**04.** చరణం :

పరములు కొటారుగా వక్కణించి పెంచే కొండ ।  
పరగు లక్ష్మీకాంతు సోబనపు కొండ ।  
కురిసి సంపదలెల్ల గుహల నిండిన కొండ ।  
విరివైన దిదివో శ్రీ వేంకటపు కొండ ॥ ॥ కట్టెదుర ॥

\- - -